# సమాధానములు - విజేతలు

## Solutions & Winners

### పద'చదరంగం' సమాధానములు - చెక్'ఆటకట్టు'

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 వి | 2 జ | 3 ము | X | 4 శి | 5 బి | X | 6 రా |
| 7 ట | ర | వ | X | 8 శు | న | 9 క | ము |
| లా | X | 10 ప్ల | 11 వం | పా | ము | గ | ము |
| 12 క్షు | 13 ద్ర | వి | ద్య | లు | X | 14 డ | రా |
| 15 డు | ని | X | 16 ము | డు | 17 పు | లు | X |
| X | 18 గ | 19 రం | X | X | 20 గ | ర | 21 ళం |
| 22 గ | యో | పా | 23 ఖ్యా | 24 న | ము | X | తా |
| తి | X | 25 అ | తి | శ | యో | క్తి | X |

**పద'చదరంగం' విజేతలు**

1. రాజేశ్వరరావు అయినాపురపు, విశాఖపట్నం.
2. సాయి దాసరి, కాలిఫోర్నియా.

( పై ఇద్దరు విజేతలకు బహుమతి త్వరలో పంపబడుతుంది.)

3. అయినాపురపు రామలక్ష్మి, విశాఖపట్నం.
4. టి. అనూప్, తూర్పుగోదావరి జిల్లా.
5. శొంఠి శారద, కాకినాడ.
6. వాసంతి మాఘపు, కాలిఫోర్నియా.
7. ఎస్. చంద్రశేఖర్, కరీంనగర్.

### సమస్యల'తోరణం' - సమాధానములు

**1.** ఇచ్చిన వివరముల ప్రకారం అమ్మాయికి '$x' వచ్చినట్లైతే, తల్లికి '$2x', అబ్బాయికి '$4x' వస్తుంది. అన్నీ కలిపి మొత్తం '$7x' వస్తుంది. సైనికాధికారి ఇచ్చిన మొత్తం $28000. కనుక, అమ్మాయికి $4000, తల్లికి $8000 మరియు అబ్బాయికి $16000 వాటాగా వస్తుంది.

**2.** రామ్ మరియు శ్యామ్ కలుసుకోడానికి 3 గంటలు పట్టింది. మొదట వారి మధ్య దూరం 36 మైళ్ళు. ఇద్దరూ గంటకు 6 మైళ్ళ చొప్పున, ఒక గంటలో 12 మైళ్ళు దూరం ప్రయాణం చేస్తారు. గంటతరువాత వారి మధ్య దూరం 24 మైళ్ళు. రెండు గంటల తరువాత వారి మధ్య దూరం 12 మైళ్ళు. వారు ప్రయాణం చేస్తున్న 3 గంటలూ చిలుక గంటకు 18 మైళ్ళ వేగంతో ఎగిరింది. అనగా చిలుక 54 మైళ్ళ దూరం ఎగిరిందన్న మాట!

**3.** థగ్ నాయకుని నిబంధనను అనుసరించి, సాధువు "మీరు నన్ను ఉరి తీస్తారు." అని చెప్తాడు. ఒకవేళ ఉరి తీసిన అది నిజము కావున అతనిని కాల్చి చంపాలి. అదే అతనిని కాల్చి చంపిన అతని వాక్యము తప్పు అయినది, కావున ఉరి తియ్యాలి. కాబట్టి అతనిని చంపడం కుదరదు.

**సమస్యల'తోరణం' - విజేతలు** : 1. శొంఠి శారద, కాకినాడ 2. సాయి దాసరి, కాలిఫోర్నియా.

## చెప్పుకోండి చూద్దాం! - ఇదిగో మేమే చెప్పేస్తున్నాం!!

1. ఆంధ్రభోజుడుగా శ్రీకృష్ణదేవరాయులు ప్రసిద్ధుడు.
2. 'ది ఫీట్ ఆఫ్ ది మాస్టర్' ను జిడ్డు కృష్ణమూర్తి రచించారు.
3. పంచమహల్ సెంటరు ఫతేపూర్ సిక్రీ, ఉత్తరప్రదేశ్‌లో ఉంది.
4. సిమ్లా హిమాచలప్రదేశ్, భారతదేశములో ఉంది.
5. ఉత్తరాంచల్ రాజధాని డెహ్రాడూన్.
6. ఓడోమీటర్ వాహనములు నడిచిన దూరాన్ని తెలియజేసే పరికరము.
7. ఒక హెక్టేరుకు 10000 చ. మీ.
8. పాదరసం యొక్క సంకేతము Hg.
9. వెంపటి చినసత్యం కూచిపూడి నాట్యమునకు సంబంధించి ప్రసిద్ధులు.
10. ఫ్రీత్రో' అనేది బాస్కెట్ బాల్. ఆటలో ఉపయోగిస్తారు.

## చెప్పుకోండి చూద్దాం! - విజేతలు :

1. రాజేశ్వరరావు అయినాపురపు, విశాఖపట్నం.
2. టి. అనూప్, తూర్పు గోదావరి జిల్లా.
3. వాసంతి మాఘపు, కాలిఫోర్నియా.
4. రవి భాగవతుల, చికాగో.

### అవసరము - కోరిక

అవసరము, కోరిక ఈ రెండూ పర్యాయ పదములుగా అనిపిస్తాయి. కాని వాటిమధ్య చాలా వ్యత్యాసముంది. అదేమిటో మనకు తెలిసిన పరిధిలో చర్చిద్దాం!

- మనము తలదాచుకోడానికి ఒక ఇల్లు ఉండాలి. అది అవసరం.
- మనము ఆకలి తీర్చుకోడానికి ఆహారం కావాలి. అది అవసరం.
- మనము ఈ శరీరాన్ని కప్పి ఉంచడానికి బట్టలు కావాలి. ఇవన్నీ అవసరాలే.

- మనది 2 అంతస్థుల భవనం. పైన ఇంకొక్క గది ఉంటే సౌకర్యంగా ఉంటుంది. ఎలాగా మొదలుపెడుతున్నాం కదా! సరే మరో పోర్షన్ వేసేస్తే బాగుంటుంది. ఇది కోరిక.
- నా బ్యాంక్ అకౌంటులో 88,000 రూపాయలున్నాయి. ఇంకో 12,000 రూపాయలు వేస్తే లక్షా పూర్తి అవుతాయి. ఇది కోరిక.
- నాకు 8 జతల బట్టలున్నాయి. 5 జతల కోటులున్నాయి. కాని మా స్నేహితుడు రాజారావు దగ్గర ఉన్న కోటు చాలా బాగుంటుంది. అలాంటిది ఒకటి తీసుకోవాలి. ఇది కోరిక.

*మన కోరికలను తగ్గించి, ఇతరుల కనీస అవసరాలకు చేయూతనివ్వగలిగితే బ్రతుకు ధన్యం కదా! ఒక్కసారి ఆలోచించండి.*